అకాల వర్షం.. అపార నష్టం

- జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం
- దెబ్బతిన్న పంటలు, నేలరాలిన మామిడికాయలు
- సర్కారు ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు

జగిత్యాలరూరల్: లక్ష్మీపూర్‌లో నేలకొరిగిన మక్కజొన్న పంట

జగిత్యాల రూరల్/పెగడపల్లి/సారంగాపూర్/కొడిమ్యాల, మార్చి 21: జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కురిసిన అకాల వర్షంతో పంటలకు నష్టం జరిగింది. లక్ష్మీపూర్, వెల్దుర్తి, కల్లెడ గ్రామాల్లో వరి, నువ్వు, మామిడి తోటలు, ఉడకబెట్టిన పసుపు దెబ్బతిన్నాయి. లక్ష్మీపూర్‌లో ఏమిటి రాజిరెడ్డి, రాజ రచ్చన్‌కు చెందిన రెండెకరాల మక్కజొన్న నేలకొరిగింది. కల్లెడ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి ఆవరణలోని తాటివనం వద్ద ధర్మపురి-జగిత్యాల రహదారిపై భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు వాహనదారుల సహాయంతో విరిగిన చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించారు. పెగడపల్లి మండలంలో మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 గంటల వరకు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మామిడి కాయలు నేలరాలాయి. కోత దశలోకి వస్తున్న వరి పొలాలు నేలకొరిగాయి. భారీ వర్షానికి ఉన్న కొద్ది మామిడి కాయలు నేలరాలాయని రైతులు విలపిస్తున్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి, నష్టపరిహారం వచ్చేలా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.

పిడుగు పాటుకు తాటిచెట్టు దగ్ధం

కొడిమ్యాల, మార్చి 21: మండలంలోని కోనాపూర్ గ్రామంలో పిడుగు పాటుతో తాటి చెట్టు దగ్ధమైంది. గ్రామంలో బండపల్లి రాజయ్య ఇంటి వెనుక ఉన్న తాటిచెట్టుపై వర్షం కురుస్తుండగా ఉరుములతో పిడుగు పడింది, తాటిచెట్టు పై భాగం కాలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

మల్లాపూర్/పెగడపల్లి/ రాయికల్/ కొడిమ్యాల, మార్చి 21: వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద సబ్సిడీపై ఇస్తున్న వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో లావణ్య సూచించారు. మల్లాపూర్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె ఏఈవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా బ్యాటరీ స్ప్రేయర్లు-8, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్లు-8, రోటవేటర్లు-4, కల్టివేటర్లు-5 మంజూరైనట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళా పట్టా పాసు పుస్తకం, ట్రాక్టర్ పరికరాలు అవసరం ఉన్న వారు ట్రాక్టర్ ఆర్సీ, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో ఈనెల 26వ తేదీలోగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఈవోలు గజానంద్, వైష్ణవి, వినీత, అనిల్, వంశీ పాల్గొన్నారు. అలాగే, పెగడపల్లి మండలానికి 6 బ్యాటరీ స్ప్రేయర్లు, 6 పవర్ ఆపరేటర్ స్ప్రేయర్లు, 3 రోటవేటర్లు, 4 కల్టివేటర్లు మంజూరైనట్లు ఏవో శ్రీకాంత్ తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 72888 94129లో సంప్రదించాలని కోరారు. రాయికల్ మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు-8, పవర్ స్ప్రేయర్లు-8, రోటవేటర్లు-4, కల్టివేటర్-5, పవర్ వీడర్లు-2, ట్రాక్టర్లు-3 మంజూరైనట్లు ఏవో ముక్తేశ్వర్ తెలిపారు. కొడిమ్యాల, మల్యాల మండలాలకు పవర్ స్ప్రేయర్లు-5, బ్యాటరీ స్ప్రేయర్లు-5, రోటవేటర్లు-2, ట్రాక్టర్ డ్రన్ ఇంప్లిమెంట్స్-3, 4 సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, బండ్ ఫార్మర్-2, బ్రష్ కట్టర్-2, పవర్ టిల్లర్, ట్రాక్టర్లు-3, పవర్ వీడర్లు-2, స్ట్రా బెలర్-2, డ్రోన్-1 చొప్పున మంజూరైనట్లు ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ తెలిపారు. అని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుపై దృష్టిసారించాలి

రాయికల్, మార్చి 21: రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టిసారించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు పేర్కొన్నారు. రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో శుక్రవారం వ్యవసాయ, ఉద్యాన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ, మండలంలో 400 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా సాగు చేసే రైతులకు సబ్సిడీపై మొక్కలు, డ్రిప్ పరికరాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్, ఉద్యాన శాఖ ఏఈవో సౌందర్య, లోహియా ఎడిబుల్ కంపెనీ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్, బత్తిని రాజేశం, చింతలపెల్లి గంగారెడ్డి, గంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కథలాపూర్, మార్చి 21: కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఏవో యోగితా శుక్రవారం అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ మొక్కలను లోహియ ఎడిబుల్ కంపెనీ వారు సబ్సిడీపై అందిస్తారని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యాన, వ్యవసాయ శాఖ ఏఈవోలను సంప్రదించాలని సూచించారు.

అసెంబ్లీ ముట్టడికి రైతులు తరలిరావాలి

నినాదాలు చేస్తున్న రైతు ఐక్యవేదిక జిల్లా నాయకుడు మహేందర్‌రెడ్డి, రైతులు

కథలాపూర్, మార్చి 21: రైతులందరికీ రూ. 2 లక్షల పంట రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు రైతు ఐక్యవేదిక జిల్లా నాయకుడు బద్దం మహేందర్‌రెడ్డి తెలిపారు. కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బద్దం మహేందర్‌రెడ్డి మాట్లాడారు. రైతులందరికీ పంట రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు జనార్దన్‌రెడ్డి, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆగస్త్య విద్యాసంస్థలో పనిచేయుటకు టీచర్స్ కావలెను. అడ్రస్: చైతన్య యువజన సంఘం, భగత్‌నగర్, KNR. ఇంటర్వ్యూ తేది: 23-3-25 న, Cell: 89777 35985/89777 35989.
NTK-0000

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

మెట్‌పల్లి శాఖ
ఖాదీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్, మెట్‌పల్లి, జగిత్యాల-505 325.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా: 1. శ్రీ కన్నం రాజయ్య తండ్రి శ్రీ కన్నం పోషయ్య, ఇం.నెం. 5-3-149/1, ఇందిరా నగర్, మెట్‌పల్లి, జగిత్యాల-505 325. **2. శ్రీమతి హేమ రఘు చిట్నేని భర్త శ్రీ CH రాఘవేంద్ర రావు,** ఇం.నెం. 3-1-42, మార్కెట్ రోడ్, మెట్‌పల్లి, జగిత్యాల 505325.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం: రూ. 6,85,290.40 + 01-03-2025 నాటికి వడ్డీ+ లీగల్ మరియు ఇతర చార్జీలు.

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

మెట్‌పల్లి ప్రాపర్ మరియు మండలం వద్ద గల, సర్వే నెం.397లో 120 చ.గజాలు విస్తీర్ణం, డి.నెం.5-3-151/ఎ వద్ద భూమి మరియు భవనం యావత్తు, డాక్యుమెంట్ నెం.732/2005 ప్రకారం సరిహద్దులు: తూర్పు: నల్ల శంకర్ ఖాళీ ప్రదేశం, పడమర: 21''వెడల్పు రోడ్, ఉత్తరం: మీసాల నర్సయ్య ఖాళీ ప్రదేశం, దక్షిణం: అరుణ ఖాళీ ప్రదేశం. ఆస్తి **శ్రీ కన్నం రాజయ్య (అలియాస్) రాజన్న తండ్రి శ్రీ పోషయ్య**కు చెందినది. ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టి.

రిజర్వు ధర: రూ.23,65,000/- బయానా: రూ.2,36,500/- బిడ్ పెంపుదల: రూ.25,000/-

ఇ-వేలం తేది & సమయం: 25-04-2025 (శుక్రవారం)న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్: https://baanknet.com

బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడిని ఉపయోగించి **https://baanknet.com** నమోదు అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** హోమ్ పేజ్‌లో ఏర్పాటుచేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించవల్సిన నెంబర్: 8291220220, ఇ-మెయిల్ ఐడి: **support.baanknet@psballiance.com.** బిడ్డర్లు వారి బిడ్లను దాఖలు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** టెండర్స్ చూడగలరు. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడతారు. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెట్‌పల్లి శాఖ, ఖాది కాంప్లెక్స్, మెయిన్ రోడ్, మెట్‌పల్లి, జగిత్యాల-505 325.**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రచురణ తేది: 22-03-2025, ప్రదేశం: మెట్‌పల్లి. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ప్రజల భాగస్వామ్యంతోనే ప్రమాదాల నియంత్రణ

- ఎస్పీ అశోక్‌కుమార్
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు 'సురక్షిత ప్రయాణం' కార్యక్రమం

బ్లాక్ స్పాట్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 21: ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రూపొందించిన 'సురక్షిత ప్రయాణం' కార్యక్రమాన్ని పట్టణంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. అలాగే, జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల(బ్లాక్ స్పాట్స్)ను నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తి స్థాయిలో నియంత్రించవచ్చని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 43 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, వివిధ శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు కళా బృందాల ద్వారా జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైవేలపై ఉన్న పెట్రోల్ బంకులు, దాబాల్లో పనిచేసే వారు, యూత్‌ను ఫస్ట్ రెస్పాండెంట్స్‌గా గుర్తించి వారికి ఫస్ట్ ఎయిడ్, సీపీఆర్‌పై అవగాహన కల్పించామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ల వద్ద సీసీ కెమెరాలు, సిగ్నళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్స్ సస్పెన్షన్‌కు సిఫార్సు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా హెల్మెట్, సీట్ బెల్ట్ నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్, సీఐలు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, నీలం రవి, ఎస్‌ఐలు సదాకర్, నరేశ్, మల్లేశం, నేషనల్ హైవే ఏఈ లక్ష్మణ్, ఏఎంవీఐ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల, మార్చి 21: శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాల విద్యార్థి ఎక్కలదేవి పద్మ బీఎస్సీ లైఫ్ సైన్స్ విభాగంలో 9.68 జీపీఏతో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. కొట్టె హర్షిత 9.53 జీపీఏ, ఎల్లంకి అఖిల 9.48 జీపీఏ, తాటిపర్తి భవితారెడ్డి 9.38 జీపీఏ, ఆరె మేఘన 9.32 జీపీఏ, ధాత్రుక మధులత 9.26 జీపీఏ, దీకొండ శ్రీజ 9.38 జీపీఏ, మరో 32 మంది విద్యార్థులు 9పైన జీపీఏ సాధించారు. విద్యార్థులు, అధ్యాపకులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ అభినందనలు తెలిపారు.

జగిత్యాల టవర్ సర్కిల్, మార్చి 21: పట్టణంలోని ఎస్ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మ్యాథమెటిక్స్ స్టాటస్టిక్స్ డాటా సైన్స్ విభాగంలో ముద్దం అఖిల 9.58 జీపీఏ సాధించి శాతవాహన యూనివర్సిటీలో మొదటి స్థానంలో నిలిచింది. లైఫ్ సైన్స్ విభాగంలో పురెల్ల సాత్విక 9.33 జీపీఏతో యూనివర్సిటీలో ద్వితీయ స్థానం, దాసరి రమణి 9.24 జీపీఏతో యూనివర్సిటీలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బీబీఏలో ఒడ్నాల వర్ష 9.07 జీపీఏతో యూనివర్సిటీలో ఐదో స్థానం, బీకాంలో సుంకె వైష్ణవి 9.06 జీపీఏతో యూనివర్సిటీలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే, 9 జీపీఏ, ఆపైన 14 మంది, 8.5 జీపీఏ, ఆపైన 40 మంది విద్యార్థులు సాధించారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ యాదగిరి రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేశ్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రిన్సిపాల్ గోపు మునీందర్ రెడ్డి, మల్లికార్జున్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోరుట్ల, మార్చి 21: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల చెందిన భీమనాతి శివాని ఎంపీసీఎస్‌లో 9.46 జీపీఏ, చింతకుంట హాసిని బీజడ్సీలో 9.45 జీపీఏ, చేపూరి శ్రీవల్లి ఎంఎస్‌టీడీఎస్‌లో 9.3 జీపీఏ, బత్తుల ప్రవళిక బీజడ్సీలో 9.1 జీపీఏ, సిరికొండ వైష్ణవి బీకాం కంప్యూటర్‌లో 9.16 జీపీఏ, కేతిరెడ్డి వైష్ణవి ఎంఎస్‌టీసీఎస్‌లో 9.12 జీపీఏ, ఆసిమా నిషాత్ బీజడ్సీలో 9.11 జీపీఏ సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ రామకృష్ణ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

జగిత్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల టౌన్/రూరల్/ సారంగాపూర్/కోరుట్ల/మారుతీనగర్/మేడిపల్లి/గొల్లపల్లి/పెగడపల్లి/కొడిమ్యాల, మార్చి 21: జిల్లాలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. మొదటి రోజు తెలుగు పేపర్-1 నిర్వహించగా, 67 పరీక్ష కేంద్రాల్లో 11,838 మంది విద్యార్థులకు గానూ 11,826 మంది హాజరు కాగా, 12 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు శాతం 99.90 నమోదైనట్లు తెలిపారు. సప్లిమెంటరీకి సంబంధించి 2 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 31 మంది విద్యార్థులకు గానూ 25 మంది విద్యార్థులు హాజరైనట్లు వెల్లడించారు. 80.65 శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్, పురాణిపేట ప్రభుత్వ హైస్కూల్, కోరుట్ల పట్టణంలోని ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఆయన వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి రాము, తహసీల్దార్ రామ్మోహన్, ఇతర అధికారులు ఉన్నారు.

సభ్యత్వ నమోదు

కథలాపూర్, మార్చి 21: యాదవులంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని యాదవ సంఘం జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షుడు గానవేని మల్లేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు. కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామంలో శుక్రవారం ఆయన యాదవులతో సమావేశం ఏర్పాటు చేశారు. 82 మంది సంఘ సభ్యత్వం తీసుకోగా, రసీదులు అందజేశారు. ఈ సమావేశంలో నాయకులు కల్లూరి దేవయ్య, బర్ల మధు, సాగర్, కసాడి గంగాధర్, మహేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.53,48,030

ధర్మపురి, మార్చి 21: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.53,48,030 సమకూరినట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. వివిధ రకాల టికెట్ల ద్వారా రూ. 23,28,707, ప్రసాదం విక్రయం ద్వారా రూ. 23,92,835, అన్నదానం ద్వారా రూ. 6,26,488 సమకూరినట్లు వివరించారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

కొడిమ్యాల, మార్చి 21: పెండింగ్ వేతనాలు చెల్లించాలని మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీడీవో స్వరూపకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, సత్తయ్య, దేవయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల ముగింపు కార్యక్రమం

జగిత్యాల టౌన్, మార్చి 21: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో శుక్రవారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ కాసు గంటి లక్ష్మణ్ మాట్లాడుతూ, యువత దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించాలన్నారు. కాగా, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల నుంచి వచ్చిన యువతకు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, కళాశాల సిబ్బంది రాజు, గోవర్ధన్, సాయి మధుకర్, సురేందర్, శ్రీనివాస్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించాలి

మెట్‌పల్లి టౌన్, మార్చి 21: ప్రజలు ఇంటి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు. ఇంటి పన్ను చెల్లింపులో సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు మున్సిపల్ కార్యాలయంలో మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యాపారులు విధిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు రుసుం చెల్లించాలని సూచించారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

కోరుట్ల, మార్చి 21: జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. పట్టణ శివారులోని మెట్‌పల్లి రోడ్డులో గల సర్వే నంబర్ 1304లో ఉన్న ఐదెకరాల ప్రభుత్వ భూమిలో క్రికెట్ గ్రౌండ్, జంబిగద్దె రోడ్డు సమీపంలో సర్వే నంబర్ 923లో 30 ఎకరాల ప్రభుత్వ స్థలంలో నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం శుక్రవారం పరిశీలన చేశారు. భూమికి సంబంధించిన హద్దులు, ఇతర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, మార్చి 21: కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన చిలుక అనసూర్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబసభ్యులను శుక్రవారం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు గుండారపు గంగాధర్, గంగరాజం, విద్యాసాగర్‌రావు, గోపి, చిన్నయ్య తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, మార్చి 21: భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించినప్పుడు అతి తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేపట్టడానికి హైపర్ అనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు ఎస్ఈ సాలియా నాయక్ తెలిపారు. కాగా, జగిత్యాలలో హైపర్‌కు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, హైపర్ కార్యాచరణ ప్రణాళిక భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించినప్పుడు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వినియోగదారులకు అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా అందించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.

జగిత్యాల రూరల్, మార్చి 21: కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని ఈనెల 26న ఢిల్లీలో అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో వందలాది కళాకారులతో ధూంధాం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్ మారంపల్లి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం జగిత్యాలలో ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామంచ భరత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, సంపత్ కుమార్, శంకర్, రాజు, మకిలి ఇజ్రాయిల్, దీపక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కొడిమ్యాల, మార్చి 21: మండలంలోని చెప్యాల గ్రామంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను శుక్రవారం అడిషనల్ డీఆర్డీవో మదన్ మోహన్ పరిశీలించారు. వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సతీశ్, టీఏ భువన్, పంచాయతీ కార్యదర్శి స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

జగిత్యాల, మార్చి 21: 2020-21 వార్షిక సంవత్సరంలో లబ్ధిదారులకు మంజూరైన ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని టీఎవైఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో సుమారు 150 మంది లబ్ధిదారులు అప్పు చేసి బ్యాంకుల్లో డిపాజిట్ చేశారన్నారు. ఈ సమావేశంలో టీఏవైఎస్ జిల్లా అధ్యక్షుడు కొంగర పవన్, టీపీఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి పోరాటానికి రజకులు సిద్ధం కావాలి

రాయికల్, మార్చి 21: సమిష్టి పోరాటానికి రజకులు సన్నద్ధం కావాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ పిలుపునిచ్చారు. రాయికల్ మండలం భూపతిపూర్‌లో శుక్రవారం ఆయన తెలంగాణ రజక సంఘం గ్రామస్థాయి చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పూసాల సంపత్ మాట్లాడుతూ, రజకుల సమస్యలను పరిష్కరించాలని, రజక కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలని, నిధులు కేటాయించాలని, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బండపల్లి మల్లేశ్వరి, బొడ్డుపల్లి జగన్, అలువాల హన్మాండ్లు, గంగరాజం, విజయ్‌కుమార్, రాములు, నారాయణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

జగిత్యాల, మార్చి 21: జగిత్యాలలోని సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏడీఈ జవహర్‌లాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల టౌన్ 1, 2, 3, చల్‌గల్, పొలాస సెక్షన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

బాలసదన్‌కు కూలర్లు అందజేత

జగిత్యాల రురల్, మార్చి 21: జగిత్యాలలోని బాల సదన్‌లో చిన్నారులకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం కూలర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, చంద్రమోహన్, సతీశ్, విజయ, అనురాధ, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి నరేశ్, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త శుద్ధీకరణ ప్రక్రియ పరిశీలన

కోరుట్ల, మార్చి 21: పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల డంపు యార్డులో బయో మైనింగ్ ద్వారా చేపడుతున్న చెత్త శుద్ధీకరణ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. బయో మైనింగ్ పనితీరు గురించి తెలుసుకొని సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. బయోమైనింగ్ ద్వారా డంపు యార్డులోని చెత్తను ప్రాసెసింగ్ చేసి సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ సురేశ్, అసిస్టెంట్ ఇంజినీర్ అరుణ్‌కుమార్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల..

మల్లాపూర్, మార్చి 21: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పెద్దమ్మ వాడలో సీసీ రోడ్ల నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 27 లక్షలు మంజూరు చేశారు. కాగా, సంబంధిత పనులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్లాపూర్ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, నాయకులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, భిక్షపతి, భూమన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఉగ్ర నరసింహ స్వామి పుష్పయాగం

స్వామి వారి పుష్పయాగం పూజలో పాల్గొన్న ఆలయ ఈవో, చైర్మన్

ధర్మపురి, మార్చి 21: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఉగ్ర నరసింహ స్వామి పుష్పయాగం, వేంకటేశ్వర స్వామి ఏకాంతోత్సవ పూజలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా పండితులు స్వామివారలకు ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. స్వామి వారలను భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేశ్, బొల్లారపు పోచన్న, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్‌కుమార్, మందుల మల్లేశ్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, సంబెట తిరుపతి, స్తంభంకాడి గణేశ్‌కుమార్, వొజ్జల సౌజన్య, అవ్వ గంగాధర్, ఆలయ ఉప ప్రధాన అర్చకుడు నేరెల్ల శ్రీనివాసాచార్య , వేద పండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కోరుట్ల రూరల్, మార్చి 21: మండలంలోని ఐలాపూర్ గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 38 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నగునూరి గంగాధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజయ్య, కార్యదర్శి దీకొండ రాజనర్సయ్య, కోశాధికారి మాసుల అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులు పన్నాల అంజిరెడ్డి, మధు, నవీన్, గణేశ్, కిరణ్, వైద్యులు, పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

సారంగాపూర్, మార్చి 21: తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు సంబంధించిన బిల్లును అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి, తమను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొండ ప్రభాకర్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

రాయికల్, మార్చి 21: రాయికల్ పట్టణంలోని 8 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లలకు శుక్రవారం అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ, రెండేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇంగన్‌వాడీ టీచర్లు పద్మ, రమాదేవి పాల్గొన్నారు.